# 374.

"శాశ్వతుడైన దేవుడు నీకు నివాస స్థలము నిత్యముగ నుండు
బాహువులు నీ క్రిందనుండును" ద్వితి కాం 33:27

పల్లవి:అనాది దేవుడు ఆశ్రయము - తన బాహువులు నీ కాధారమే

అ॥ప॥:నిత్యమైన సత్య దేవుడు సర్వకాలము మన దేవుడు
మరణము వరకు మమ్ము నడిపించును

1. కరుణతోనే ఆకర్షించె శుద్ధ దివ్య ప్రేమ
ఈ అరణ్యములో ఆశ చూపి నీకు
బ్రతిమాలుచు నిన్ను పిలిచెన్ ॥నిత్యమైన॥

2. అంధకార మార్గమందు శుద్ధ దివ్యజ్యోతి
దుఃఖపూరితమగు లోయలన్నిటిని
నీటి యూటలుగా మార్చెన్ ॥నిత్యమైన॥

3. కృపను చూపి మనస్సు కరిగె శుద్ధ దివ్యప్రేమ
నీదు సమాధానమనుబంధమును
నిక్కముగ ప్రభువే కాయును ॥నిత్యమైన॥

4. ఈ భువిన్ నీవు - గడుపు యాత్ర ప్రభువు దయవలనే
కారడవియైనన్ - ప్రభు రొమ్ముననే
దొరుకును నెమ్మది నీకు ॥నిత్యమైన॥

5. ఎండిన జీవితము - చిగిరించినదే దైవకృపవలనే
శాశ్వతానందము శిరముపై వెలయున్
దుఃఖము నిట్టూర్పులు పోవున్ ॥నిత్యమైన॥

6. సంతసముతో తిరిగి రమ్ము దైవబలముచే
సీయోను కొండకాయన నిన్ను చేర్చును
శాశ్వతానంద మొందెదవు ॥నిత్యమైన॥